# COMMERCE (2022 - 2023)

## యువత అడుగులు వేయాలి




● తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి శాంత

**వేద న్యూస్, హైదరాబాద్:**
పిన్న వయసు నుంచే యువత నూతన ఆవిష్కరణలు, వ్యాపారానికి అవకాశమున్న ఆలోచనలు చేస్తున్నారని, అలాంటి యువతకు తగిన వేదికలను ఏర్పాటు చేయడం కోసమే టీ హబ్-1, టీ హబ్-2లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ శాంత అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్-మేనేజిమెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సభలో

మిగతా 4వ పేజీలో..

### నూతన ఆవిష్కరణల దిశగా

## యువత అడుగులు వేయాలి

మొదటి పేజీ తరువాయి..

బుధవారం శాంత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే మహిళల కోసం వీ-హబ్ నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం యువత కోసం ప్రత్యేకంగా వై-హబ్ ప్రారంభించే ఆలోచనలో ఉందని చెప్పారు. కేవలం ఇంజినీరింగ్, టెక్నాలజీ కోర్సులు చదివిన నగరాలలోని విద్యార్థులను కాక, గ్రామీణ ప్రాంతాలలో యువత నిజజీవిత సమస్యలకు సూచించే పరిష్కారాలకు ఎక్కువ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాన వక్త అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ శాఖాధ్యక్షులు ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ సదస్సులో పత్ర సమర్పణ చేస్తున్న అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తాము ఎంచుకున్న విషయంలో ఆచరణాత్మక సూచనలు చేయాలని అన్నారు. సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఆవిష్కరణ, పరిశోధన, వ్యాపారాత్మక ఆలోచనల దిశగా వివిధ కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా వాణిజ్య శాస్త్ర విభాగం సదస్సు నిర్వహిస్తున్నదని తెలిపారు. కళాశాల విద్యాశాఖ ఏజీవో డాక్టర్ డిటి.చారి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. సమన్వయకర్త డా.ఝాన్సీ రాణి సదస్సు ఉద్దేశాలు తెలిపారు. డాక్టర్ జయా కాగడా నిర్వహణలో సాగిన సభలో వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యక్షులు డా.జె.రత్న ప్రభాకర్, డా.మల్లికార్జున్, డా.శ్రీధర్, శ్రీ.గజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆవిష్కరణల దిశగా యువత అడుగులు వేయాలి



మాట్లాడుతున్న తెలంగాణ
చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ శాంత

**చార్మినార్:** నూతన ఆవిష్కరణల దిశగా యువత అడుగులు వేయాలని తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ శాంత అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కామర్ మేనేజ్‌మెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సభలో డాక్టర్ శాంత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుగా వచ్చే మహిళల కోసం వీ-హబ్ నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వం.. ప్రస్తుతం యువత కోసం ప్రత్యేకంగా వై-హబ్ ప్రారంభించే ఆలోచనలో ఉందన్నారు. కేవలం ఇంజినీరింగ్, టెక్నాలజీ కోర్సులు చదివిన నగరాల్లోని విద్యార్థులను కాక గ్రామీణ ప్రాంతాల్లో యువత నిజజీవిత సమస్యలకు సూచించే పరిష్కారాలకు ఎక్కువ గుర్తింపు ఉంటుందన్నారు. అలాంటి వారిని వివిధ కార్యక్రమాల ద్వారా గుర్తించి వారికి కావాల్సిన ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ శాఖాధ్యక్షులు ఆచార్య చెన్నప్ప, సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, కళాశాల విద్యాశాఖ ఏజీఓ డాక్టర్ డి.టి.చారి, డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ జయా కాగడా, వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ జె.రత్న ప్రభాకర్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీధర్, గజేంద్రబాబు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు

**తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డా.శాంత**



**దిశ, చార్మినార్ :** సుసంపన్నమైన మానవ వనరులన్న భారతదేశం వైపు ప్రపంచదేశాలు చూస్తున్నాయని, పిన్న వయసునుండే ఇక్కడి యువత నూతన ఆవిష్కరణలు, వ్యాపారానికి అవకాశమున్న ఆలోచనలు చేస్తున్నారని, అలాంటి యువతలకు తగిన వేదికలను ఏర్పాటు చేయటం కోసమే టి.హబ్-1, టి.హబ్-2 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి, డా.శాంత అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్-మేనేజిమెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సభలో డా.శాంత ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే మహిళల కోసం హబ్ నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం యువత కోసం ప్రత్యేకంగా హబ్ ప్రారంభించే ఆలోచనలో ఉందని అన్నారు. కేవలం ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సులు చదివిన నగరాలలోని విద్యార్థులను కాక, గ్రామీణ ప్రాంతాలలో యువత నిజజీవిత సమస్యలకు సూచించే పరిష్కారాలకు ఎక్కువ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ ఏజీవో డా.డిటి. చారి ,డా.ఝాన్సీ రాణి,డా.జయా కాగడా, వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యక్షులు డా.జె. రత్న ప్రభాకర్, డా.మల్లికార్జున్, డా.శ్రీధర్, గజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.